News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :317 | ఖమ్మం | మంగళవారం డిసెంబర్ 31, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నారు

- సంధ్య థియేటర్ పరిణామాల విషయంలో హీరోనే తప్పు పట్టడం సరికాదు..
- పుష్ప-2 సినిమా టీం సరిగా వ్యవహరించలేదు
- రేవతి కుటుంబాన్ని వాళ్లు పరామర్శించాల్సింది
- పార్టీకి బాగా పని చేసినందుకే నాగబాబుకు పదవి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



'హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ ఘటనను పుష్ప-2 చిత్ర యూనిట్ సరిగా డీల్ చేయలేదు. తప్పు జరిగిన తర్వాత వ్యవహరించాల్సిన తీరు అది కాదు. సినిమా కోసం ఒక యూనిట్‌గా పని చేసి, ఏదైనా ఇబ్బంది వస్తే మాత్రం దానికి సినిమా హీరోను బాధ్యుడిని చేయడం సరికాదు. అనవసరంగా గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకు తెచ్చుకున్నారు. ఈ అంశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఆయన ప్రజల విషయంలో ఎలా వ్యవహరించాలో అలా వ్యవహరించారు. తెలంగాణ సీఎం ఈ సినిమాకు ఎంతో

వివరాలు 2లో..



అసెంబ్లీలో రేవంత్ సర్కార్ తీర్మానం

## మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో విగ్రహం ఏర్పాటు చేస్తం

సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పాటుకు మార్గం

### ప్రపంచంతో పోటీ పడేలా విప్లవాత్మక మార్పులు

నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన మహానాయకుడు

అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం రేవంత్

- మద్దతు తెలిపిన విపక్ష బీఆర్ఎస్ పార్టీ
- దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి
- భారతరత్న అవార్డుకు పూర్తి అర్హులన్న మాజీ మంత్రి కేటీఆర్


వివరాలు 2లో..

వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల కన్నుమూ సిన భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న' ప్రకటించాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపె ట్టింది. ఈ తీర్మానానికి విపక్ష బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...

## రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ

- శ్రీవారి దర్శనంకు సంబంధించి లేఖ రాసిన ఏపీ సీఎం
- తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతిస్తున్నట్లు వెల్లడి
- చంద్రబాబుకు, టీటీడీ ఛైర్మన్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ థ్యాంక్స్


వివరాలు 2లో..



## శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్

- నిన్న రాత్రి 10 గంటల 15 సెకన్లకు నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- టార్గెట్, ఛేజర్ అనే ఉపగ్రహాలను మోసుకెళ్లిన పీఎస్ఎల్వీ సి-60
- డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ అభివృద్ధిలో భాగంగా తాజా ప్రయోగం
- ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో సంబరాలు

వివరాలు 2లో..




## సాంకేతిక రంగంలో అగ్రస్థానమే లక్ష్యం

- ఆ దిశగా తెలంగాణ అభివృద్ధికి సహకరించండి
- స్కిల్స్ వర్సిటీలో భాగస్వాములు కండి
- సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి
- అన్ని విధాలుగా సహకరిస్తామని మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈవో హామీ



సాంకేతిక రంగంలో ప్రపంచంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి, అభివృద్ధికి సహకరించాలని మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈవో సత్య నాదెళ్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'లో భాగస్వాములు కావాలని.. ఏఐ, జెన్ ఏఐ, క్లౌడ్ సహా వివిధ సాంకేతిక

వివరాలు 2లో..

## బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉగాది నుంచి

అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్ణయం

: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ఉగాది నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్న ఇతర రాష్ట్రాల్లో త్వరితగతిన పరిశీలన పూర్తి చేసి సమగ్ర నివేదికను సమర్పించాలని కోరారు. ఆర్టీసీ వ్యవహారాలపై సోమవారం ఆయన సచివాలయంలో రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి,

వివరాలు 2లో..



## రికార్డుస్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

- అక్టోబర్ 26న ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ
- ఇప్పటికే 90 లక్షలు దాటిన సభ్యత్వాలు
- కార్యకర్తల కోరిక మేరకు సంక్రాంతి వరకు పొడిగించే అవకాశం
- అత్యధిక సభ్యత్వాలతో నెల్లూరు టాప్

వివరాలు 2లో..

తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు రికార్డు స్థాయిలో దూసుకెళ్తున్నాయి. అక్టోబర్ 26న టీడీపీ సభ్యత్వాల నమోదు ప్రక్రియ ప్రారంభం కాగా ఇప్పటికే 90 లక్షలు దాటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు అండమాన్-నికోబార్‌లలో




## న్యూఇయర్ వేడుకలు... ఈ రోజు రాత్రి హైదరాబాద్‌లో ఆ ఫ్లైఓవర్లు క్లోజ్

- సైబరాబాద్ పోలీసుల ఆంక్షలు
- ఐటీ కారిడార్‌లోని ఫ్లైఓవర్ల మూసివేత
- నేడు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు మూసివేత

వివరాలు 2లో..



## పేర్ని నాని భార్య జయసుధకు మరోసారి నోటీసులు

- పేర్ని నాని భార్య జయసుధ పేరిట గోడౌన్
- గోడౌన్ నుంచి బియ్యం మాయం అయినట్టు గుర్తింపు
- ఇటీవల రూ.1.68 కోట్ల జరిమానా
- పెరిగిన షార్టేజికి అదనంగా రూ.1.67 కోట్లు చెల్లించాలని తాజా నోటీసులు

వివరాలు 2లో..



## తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారుల బదిలీ

- 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన అధికారుల బదిలీ
- కామారెడ్డి ఏఎస్పీగా చైతన్యరెడ్డి నియామకం
- జనగామ ఏఎస్పీగా నియమితులైన చేతన్ నితిన్

వివరాలు 2లో..




## తూర్పు గోదావరి జిల్లాలో రేవ్ పార్టీ..!

- కోరుకొండలో పోలీసుల తనిఖీలు
- ఐదుగురు మహిళలు, 14 మంది పురుషుల అరెస్ట్
- గుంటూరు ప్రాంతానికి చెందినవారుగా గుర్తింపు

వివరాలు 2లో..



# గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నారు

- మొదటి పేజి తరువాయి

అండగా నిలబడ్డారు. ఆయన ఏమీ జగన్‌లా వ్యవహరించలేదే?" అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. తన సోదరుడు నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడాన్ని పూర్తిగా సమర్థించుకున్నారు. 'పార్టీ కోసం నాలాగే ఆయనా పని చేశారు. దీన్ని వారసత్వ రాజకీయంగానో, ఒకే కులం అనే కోణంలోనో చూడకూడదు' అని పవన్ కల్యాణ్ చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వాటిలో ముఖ్యాంశాలివి..

**మానవత్వం లోపించింది**

'సంధ్య థియేటర్‌కు హీరో వస్తున్నప్పుడు ముందే మరింతగా సన్నద్ధం ఏర్పాటు చేసుకోవాల్సింది. ఒక కుటుంబం ఒక చల్లని సాయంత్రం సినిమా చూసి వచ్చి ఇంట్లో ఆ సినిమా ముచ్చట్లు మాట్లాడుకోవాల్సింది పోయి, తల్లి చనిపోవడం చాలా బాధాకరం. మర్నాడు చిత్ర యూనిట్ నిర్మాత, దర్శకులు ఆ ఇంటికి వెళ్లి వాళ్లకు అండగా ఉంటామని చెప్పాల్సింది. వారి ఆవేదన పంచుకోవాల్సింది. మూడోరోజు అల్లు అర్జున్ కూడా వెళ్లి ఉండాల్సింది. మన వల్ల ఎవరైనా చనిపోయారంటే గుండె బరువైపోతుంది. ఈ వ్యవహారాన్ని సరిగా హ్యాండిల్ చేసి ఉంటే ఇంత గొడవ జరిగేది కాదు. ఇక్కడ మానవత్వం కూడా లోపించింది.

**చట్టం ఎవరికైనా సమానమే**

తెలంగాణ ప్రభుత్వం మృదువుగా వ్యవహరించడం ఎలా కుదురుతుంది? ఎవరు తప్పు చేసినా చట్టం ఒకటే. దటీజ్ రేవంత్‌రెడ్డి. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నాపై కేసు నమోదు చేసినా అది తొలగించెయ్యడం కుదరదు. నేను ఎవరనేది ముఖ్యం కాదు. నా వల్ల ఏం జరిగిందనేదే చట్టానికి ముఖ్యం. అల్లు అర్జున్ సీఎం రేవంత్‌రెడ్డి పేరు మరచిపోవడం వల్ల ఇలా జరిగిందనడం సరికాదు. పుష్ప సినిమాకు సీఎం రేవంత్ ఇచ్చిన ప్రోత్సాహం ఎక్కడా ఇవ్వలేదు. జగన్‌లా ఆయన సినిమా పరిశ్రమను నలిపెయ్యలేదు. ధరలు పెంచారు. బెనిఫిట్ షోలకు, అదనపు ఆటలకు అనుమతులు ఇచ్చారు. ఆ తర్వాతి పరిణామాలు అనుకోకుండా జరిగిపోయాయి. క్లిష్ట సమయంలో రేవంత్ ఏం చేయాలో అదే చేశారు. లేకపోతే ప్రజల నుంచి విమర్శలు వచ్చేవి. ఇందులో రాజకీయ కోణం లేదు. అల్లు అర్జున్ మామ కాంగ్రెస్ మనిషే.

**ఎమ్మెల్సీ అయ్యాకే నాగబాబుకు మంత్రిపదవి**

జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు తొలుత ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాతే మంత్రి పదవి వస్తుంది. ఏ కోటాలో ఎమ్మెల్సీ అవుతారో చూడాలి. అప్పుడు మంత్రి పదవికి ఆస్కారం ఉందో లేదో పరిశీలించాలి. ఒకే కులానికి మంత్రి పదవులు దక్కాయని, నాగబాబుకు పదవి వారసత్వ రాజకీయమనే విమర్శలు తగవు. హరిప్రసాద్ ఎమ్మెల్సీ అయ్యారు. ఆయన కులం ఏమిటో తెలియదు. నాదెండ్ల మనోహర్ ఒకవేళ ఎస్సీ అయినా మంత్రి అయ్యుండేవారు. మనుషులను కులంతో చూస్తామా? కందుల దుర్గేష్ ఏ కులమో కూడా తెలియదు. నాగబాబు నా సోదరుడు కాకున్నా.. పార్టీలో నాతో కలిసి ప్రయాణించినందుకు, పార్టీకి ఈ స్థాయిలో పని చేసినందుకు పదవి ఇచ్చేవాళ్లం. పార్టీకి పని చేసిన తీరు ఆధారంగానే గుర్తింపు ఉంటుంది. నాగబాబు అనేక త్యాగాలు చేశారు. అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేయాలనుకున్నారు. గెలిచే స్థానం అది. పొత్తులో భాగంగా భాజపా కోసం త్యాగం చేశారు. రాజ్యసభ అభ్యర్థిత్వం వస్తుందనుకున్నా వారి ఇబ్బందుల వల్ల ఇవ్వడం కుదరలేదు. ఇప్పుడు ఎమ్మెల్సీని చేసి మంత్రిని చేయాలనుకున్నాం. ఇదంతా ఆయన పార్టీకి బాగా పని చేయడం వల్లే' అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

**చిరంజీవి ముసుగేసుకుని సినిమాకెళ్లేవారు..**

ప్రేక్షకులకు సినిమా అనుభూతిని దూరం చేయకూడదనే నేను థియేటర్‌కు వెళ్లి సినిమా చూడటం మానేశా. నా మూడో సినిమా నుంచే మానుకున్నా. హీరో ప్రేక్షకుల అభినందన, స్పందన నేరుగా చూడాలనుకుంటారు. దేవుడికైనా స్తుతి కావాల్సిందే. చిరంజీవి ముసుగు పూర్తిగా కప్పేసుకుని థియేటర్‌కు వెళ్లి సినిమా చూసేవారు. నేను కూడా అలా ప్రయత్నించాను. కానీ నా కళ్లు చూసి గుర్తు పట్టేసేవారు.

# బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉగాది నుంచి

- మొదటి పేజి తరువాయి

ఆ సంస్థ ఎండీ, డీజీపీ ద్వారకా తిరుమలరావు, రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే తదితర అధికారులతో సమీక్షించారు. 'సంక్రాంతి నుంచే ఉచిత ప్రయాణ పథకాన్ని అమలుచేయాలని అనుకున్నాం' అని మొదట సీఎం చెప్పగా.. మంత్రి, అధికారులు స్పందిస్తూ...జీరో టికెటింగ్ విధానం, ఇతర ఏర్పాట్లకు కొంత సమయం పడుతుందనీ.. 15 రోజుల్లో వీటన్నింటినీ సిద్ధం చేయడం కష్టమని తెలిపారు. దీనిపై చర్చ అనంతరం ఉగాది నుంచి అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. 'ఈ పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించండి.. అలాంటివి మనకు ఇక్కడ రాకుండా చూసుకునేందుకు ఎలాంటి పరిష్కార మార్గాలను అనుసరించాలన్నదానిపై నివేదికను సిద్ధం చేయండి' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. 'మంత్రివర్గ ఉపసంఘం జనవరి 3న కర్ణాటక, 6, 7 తేదీల్లో దిల్లీలో పర్యటించి.. అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పిస్తుంది' అని మంత్రి రాంప్రసాదరెడ్డి ముఖ్యమంత్రికి తెలిపారు.

**విద్యుత్ బస్సులపై ఏం చేద్దాం?**

ఈ సమావేశంలో విద్యుత్ బస్సులపై కూడా చర్చ జరిగింది. 'పీఎం-ఇ' బస్సు పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి 750 విద్యుత్ బస్సులను తీసుకోబోతున్నాం..అవి కాకుండా మరో 1,250 బస్సులు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ..'ఈ బస్సులను అద్దె విధానంలో తీసుకుంటే మంచిదా? ఆర్టీసీనే సొంతంగా తీసుకుంటే మేలా..? లేక డీజిల్ బస్సులతోనే ప్రయోజనం ఉంటుందా? నిర్వహణ భారం ఏ బస్సులైతే తగ్గుతుంది? అలాగే మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేసే క్రమంలో ఏవి ప్రయోజనకరం అనేది కూడా పరిశీలించాలి. ఈ అంశాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వండి' అని చంద్రబాబు వారికి సూచించారు.

## న్యూఇయర్ వేడుకలు... ఈ రోజు రాత్రి హైదరాబాద్‌లో ఆ ఫ్లైఓవర్లు క్లోజ్

ఈ రోజు రాత్రి న్యూఇయర్ వేడుకల సందర్భంగా సైబరాబాద్ పోలీసులు ఆంక్షలు విధించారు. మంగళవారం రాత్రి ఐటీ కారిడార్‌లోని ఫ్లైఓవర్లను
మూసివేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఇవి మూసివేస్తున్నట్లు చెప్పారు.ఔటర్ రింగ్ రోడ్డుపై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపడతారన్నారు.
న్యూఇయర్ సమయంలో మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.
మరోవైపు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయన్నారు.

**మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు**

నూతన సంవత్సరాది సందర్భంగా మెట్రో ప్రయాణ వేళల్లోనూ మార్పులు చేశారు. నేడు అర్ధరాత్రి 12.30 వరకు మెట్రో సర్వీసులను పొడిగిస్తూ ఎల్ అండ్ టీ మెట్రో నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎల్ అండ్ టీ మెట్రో వెల్లడించింది. ప్రతి కారిడార్‌లో చివరి మెట్రో స్టేషన్ నుంచి ఆఖరి సర్వీస్ అర్ధరాత్రి 12.30 గంటలకు బయలుదేరుతుందని తెలిపింది.

# సాంకేతిక రంగంలో అగ్రస్థానమే లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

అవసరాలకు అనుగుణమైన వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మద్దతుగా నిలవాలన్నారు. హైదరాబాద్‌లోని సత్య నాదెళ్ల నివాసంలో ఆయనతో సోమవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సత్య నాదెళ్లకు శాలువా కప్పి, జ్ఞాపిక ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, కొత్త మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు అమలు చేస్తున్న ప్రణాళికలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను అందుబాటులో ఉంచేందుకు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు.

"హైదరాబాద్‌లోని తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటి. హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభించిన నూతన ప్రాంగణంలో 4 వేల మంది సాంకేతిక నిపుణులకు ఉద్యోగావకాశాలు లభించాయి. ప్రస్తుతం 10,000 మందికి ఉపాధి కల్పిస్తోంది. త్వరలో చందనవెల్లిలో రెండుబీ మేకగూడ, షాద్‌నగర్‌లలో ఒకటి చొప్పున మొత్తం నాలుగు డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. ఏఐ సదస్సులో కుదిరిన ఒప్పందంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఏఐలో శిక్షణ కార్యక్రమాన్ని మైక్రోసాఫ్ట్ ప్రారంభించింది. ఇప్పటికే 100 మందికిపైగా ఉద్యోగులకు వారం రోజుల క్రితం శిక్షణ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి మీరు అందిస్తున్న సహకారం అభినందనీయం. ప్రభుత్వం కొన్ని ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను అమలు చేస్తోంది. క్లౌడ్ కంప్యూటింగ్‌కు సంబంధించి ఎక్సలెన్సీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీనికి భాగస్వామిగా మైక్రోసాఫ్ట్ ఉండాలి. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ఇందులో పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పాలి. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీలో చదివే విద్యార్థులకు ఏఐ, జెన్ ఏఐలో శిక్షణ ఇచ్చి అత్యున్నత సాంకేతిక ఉద్యోగాలు లభించేలా తోడ్పాటు అందించాలి. హైదరాబాద్ సహా తెలంగాణలో ఏర్పాటయ్యే అంకురాలకు ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్స్ ఇవ్వడంలో పూర్తిస్థాయిలో సహకారం అందించాలి. త్వరలో దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు సందర్భంగా దీనిపై ఒప్పందం కుదుర్చుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెడుతున్నందుకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల మాట్లాడుతూ.. "తెలంగాణ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనే మా నిబద్ధతను కొనసాగిస్తాం. అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. నైపుణాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులే ఆర్థికాభివృద్ధికి దోహదపడి హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్-50 నగరాల్లో ఉంచగలవు. భవిష్యత్ అవసరాలకు తగినట్లు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికత అభినందనీయం" అని పేర్కొన్నారు.

## పూజారులకు నెలకు రూ.18 వేల జీతం..

త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ తిరిగి విజయం సాధిస్తే దేవాలయాల పూజారులు, గురుద్వారాల గ్రంథి లకు నెలకు రూ.18 వేల వేత్తనాన్ని చెల్లిస్తామని ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఈమేరకు సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన మరో ఎన్నికల హామీని ఆయన వెల్లడించారు."పురోహితులు, గ్రంథిలు మన మతపరమైన ఆచారాలకు సంరక్షకులుగా కొనసాగుతున్నా రు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోలేదు. అందుకే మేము మళ్లీ అధికారంలోకి వస్తే నెలనెలా రూ.18,000 జీతం చెల్లిస్తాం. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి (మంగళవారం) నుంచి ప్రారంభమవుతుంది. హనుమాన్ ఆలయంలో నేనే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తాను" అని కేజ్రీవాల్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి అడ్డంకులు సృష్టించవద్దని బీజేపీని తాను అభ్యర్థిస్తున్నానని, ఈ ప్రక్రియను అడ్డగిస్తే పాపం చేసినట్లే అవుతుందని కేజ్రీవాల్ హెచ్చరించారు. పూజారులు, గ్రంథిలు మన దేవుళ్లకు వారధి గా ఉంటున్నారని కొనియాడారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమం లో ఆప్ పార్టీ వరుసగా ఎన్నికల హామీలను ప్రకటిస్తోంది. ముందుగా సీనియర్ సిటిజన్ల కోసం 'సంజీవని' పథకం, ఆ తర్వాత 'మహిళా సమ్మాన్ యోజన', తాజాగా అర్చకులకు నెలవారీ వేతన పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి ప్రకటిం చారు.సంజీవని యోజన కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత ఆరోగ్య సంరక్షణ ఉంటుంది. మహిళా సమ్మాన్ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఆర్థిక సాయం అందజేస్తామని ఆప్ పార్టీ ప్రకటించింది.

## మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి..

- మొదటి పేజి తరువాయి

మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదారని ప్రశంసించారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధిబాట పట్టించారని కొనియాడారు. దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని, వరుసగా రెండు పర్యాయాలు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్బీఐ గవర్నర్‌గా ఎనలేని సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా పనిచేశారని చెప్పారు. దేశానికి విశిష్ట సేవలు అందించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. విపక్షనేత, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..
మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోందని ప్రకటించారు. దేశ అత్యున్నత పౌరపురస్కారానికి మన్మోహన్ సింగ్ పూర్తి అర్హులు అని పేర్కొన్నారు.

# తూర్పు గోదావరి జిల్లాలో రేవ్ పార్టీ..!

:నూతన సంవత్సరం సందర్భంగా రేవ్ పార్టీ ఏర్పాటు చేశారనే వార్త తూర్పు గోదావరి జిల్లాలో కలకలం రేపింది. దీంతో సోమవారం
తెల్లవారుజామున పోలీసులు తనిఖీలు చేపట్టారు. కోరుకొండ మండలం బూరుగుపూడి గేట్ సమీపంలోని ఓ కల్యాణ మంటపంలో పార్టీ చేసుకుంటున్న యువతీయువకులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న వారు గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వారని తెలుస్తోంది.
పార్టీని అడ్డుకున్న పోలీసులు.. ఐదుగురు మహిళలు, 14 మంది పురుషులను అరెస్ట్ చేశారు. నిందితులు ఓ ఫెర్టిలైజర్ కంపెనీకి చెందిన వారని అధికారవర్గాల సమాచారం. నూతన సంవత్సరం సందర్భంగా ఈ పార్టీ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ రేవ్ పార్టీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పేర్ని నాని భార్య జయసుధకు మరోసారి నోటీసులు

గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని అర్ధాం గి జయసుధకు మరోసారి నోటీసులు జారీ అయ్యాయి. తొలుత 185 మెట్రిక్ టన్నుల బియ్యం మాయం అయ్యాయంటూ రూ.1.68 కోట్ల జరిమానా విధించారు. ఆ తర్వాత మరిన్ని బస్తాల బియ్యం మాయమైనట్టు గుర్తించారు. మొత్తమ్మీద గోడౌన్ నుంచి 378 మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్టు తేల్చారు. ఈ క్రమంలో, పెరిగిన షార్టేజికి కూడా జరిమానా చెల్లించాలంటూ జయసుధకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ నోటీసులు జారీ చేశారు. అదనంగా మరో రూ.1.67 కోట్లు చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## రికార్డుస్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

- మొదటి పేజి తరువాయి

కలిపి కొత్తగా చేరిన వారు కూడా ఇందులో ఉన్నారు. త్వరలోనే వీటి సంఖ్య కోటికి చేరుకుంటుందని టీడీపీ నేతలు చెబుతున్నారు. నిజానికి ఈ నెలాఖరుతోనే సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. అయితే, కార్యకర్తల సూచన మేరకు దీనిని సంక్రాంతి వరకు పొడిగించనున్నట్టు తెలుస్తోంది.

**నెల్లూరు టాప్**

నియోజకవర్గాల పరంగా చూసుకుంటే 1,44,699 సభ్యత్వాలతో నెల్లూరు టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో వరసగా పాలకొల్లు (1,42,482), ఆత్మకూరు (1,32,610), రాజంపేట (1,29,467), కుప్పం (1,25,255), ఉండి (1,13,247), గురజాల (1,08,077), వినుకొండ (1,04,141), మంగళగిరి (1,02,771), కల్యాణదుర్గం (98,899) అసెంబ్లీ నియోజకవర్గాలు టాప్-10లో నిలిచాయి.

## తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారుల బదిలీ

తెలంగాణలో పలువు రు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన అధికారులను బదిలీ చేసింది. ఉట్నూరు ఏఎస్పీగా కాజల్, ఆసిఫాబాద్ ఏఎస్పీగా ఎస్. చిత్తరంజన్ నియమితులయ్యారు. కామారెడ్డి ఏఎస్పీగా చైతన్యరెడ్డి, జనగామ ఏఎస్పీగా చేతన్ నితిన్, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేష్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా మౌనిక, భువనగిరి ఏఎస్పీగా రాహుల్ రెడ్డి నియమితులయ్యారు.

## రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు లేఖ రాశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతిస్తున్నట్లు ఈ లేఖలో పేర్కొన్నారు.ప్రతివారం ఏదైనా రెండు రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనం కోసం 2 లేఖలు, ప్రత్యేక దర్శనం కోసం 2 లేఖలను స్వీకరించనున్నట్లు అందులో తెలిపారు. సోమవారం నుంచి గురువారం వరకు ఏవైనా రెండు రోజులు అనుమతిస్తామన్నారు.చంద్రబాబుకు, టీటీడీ ఛైర్మన్‌కు తెలంగాణ స్పీకర్ థ్యాంక్స్తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుమతించిన నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు స్పీకర్ ఓ ప్రకటనను విడుదల చేశారు.తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని తాను కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి వినతిపత్రాలు అందించానని ఆ ప్రకటనలో తెలిపారు. సిఫార్సు లేఖలకు అంగీకరించినందుకు తెలంగాణ ప్రజల తరఫున వారికి ధన్యవాదాలు చెబుతున్నానని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ భక్తులకు వెంకటేశ్వరస్వామి దర్శనం, వసతి మరింత సులభమవుతుందన్నారు.

## శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్

శ్రీహరికోటలోని షార్ రాకెట్ ప్రయోగం కేంద్రం నుంచి చేపట్టిన పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్ అయింది. స్పేస్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ (స్పేడెక్స్) లో భాగంగా టార్గెట్, ఛేజర్ అనే జంట ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సి-60 రాకెట్ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ రెండు శాటిలైట్ల బరువు 440 కిలోలు. నిన్న రాత్రి 10 గంటల 15 సెకన్లకు కౌంట్ డౌన్ ముగియగా, రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటి తర్వాత ఎలాంటి లోపాలకు తావులేని రీతిలో టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి చేర్చింది. అంతరిక్షంలో స్పేస్ క్రాఫ్ట్ ల డాకింగ్, అన్ డాకింగ్ చేసేందుకు అవసరమైన టెక్నాలజీని అభివృద్ధి చేయడం ఈ రాకెట్ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. సొంతంగా ఓ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలనుకుంటున్న భారత్ కు ఈ డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ ఎంతో కీలకం. ఇప్పటివరకు ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనా వద్ద మాత్రమే ఉంది. ఇక, పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో, ఇస్రో వర్గాలు సంబరాలు చేసుకున్నాయి.

# 449 కేజీల గంజాయి కాల్చివేత..

● రూ. 1.12 కోట్ల గంజాయి కాల్చివేత..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 30, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో 24 కేసుల్లో పట్టుకున్నటువంటి 449 కేజీల గంజాయిని సోమవారం కాల్చి వేసినట్లు ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. గంజాయిని ఖమ్మం పరిధిలో ఉన్నటువంటి ఏ డబ్ల్యు ఎం కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ గోపాల్పేట్ తాళ్లపేట మండలంలో గంజాయిని దహనం చేశారు. కాల్చి వేసిన గంజాయి విలువ రూ. 1.12 కోట్ల విలువ ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని కాల్చివేసిన సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి అభినందించారు.

గంజాయ కాల్చివేత కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ గణేష్ భద్రాచలం సిఐ రసూల్ ఉన్నిసా బేగం ఉన్నారు.

# జామా మజీద్ చైర్మన్ ఫయాజ్ భార్య మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),డిసెంబర్ 30,పాల్వంచ ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు, నటరాజ్ సెంటర్ లోని జామా మజీద్ సదర్ మహ్మద్ ఫయాజ్ జుల్ హాసన్ భార్య అనారోగ్యంతో మరణించారు. పాత పాల్వంచ లోని ఫయాజ్ స్వగృహం లో ఆమె భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళుర్పించారు. ఫయాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, దారా చిరంజీవి, ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క- ఎస్ ఎఫ్ ఐ.

మా దేహం ముక్కలైన.. ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం - ఎస్ ఎఫ్ ఐ




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30, ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన.. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కాలేజ్ , నందు ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ నాయకులు రవీంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యస్. భూపేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రం లోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం– పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజా స్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యుల తో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలు పెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటి కీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటి కి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ, శాస్త్రియ విద్యా విధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తు లో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు. విద్యార్థుల సమస్య లే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు, నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడం లో విఫలమైందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, చందు వర్ధన్, ప్రశాంత్, కార్తీక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం నందు స్నాక్స్, చాట్, ఇతర తయారీ కొరకు దరఖాస్తులు ఆహ్వానం.

● ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం కార్యాలయం ఆవరణలో ఉన్న గిరిజన మ్యూజియం నందు స్నాక్స్, చాట్, గిరిజన సాంప్రదాయ మరియు ఇతర వంటకాల తయారీలో ఆసక్తిగల మరియు అనుభవం ఉన్న అభ్యర్థుల నుండి ఈ నెల 31 నాడు దరఖాస్తులు స్వీకరించ బడునని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.

కావున ఆసక్తిగల అభ్యర్థులు మీ యొక్క వివరములు, అనుభవ ద్రవ పత్రాలతో ఐటీడీఏ భద్రాచలం సమావేశ మందిరం నందు ఈ నెల 31 మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు హాజరు కావాలని అదే రోజు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నియమ నిబంధనలకు లోబడి జరుపబడునని ఆయన అన్నారు.

# "కలెక్టర్ ఆఫీస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయండి.

● బస్ చార్జీలను పునరుద్ధరించండి."
● చంద్రకాంత్ నాయక్ ,



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),డిసెంబర్ 30,భద్రాద్రి కోత్తగూడెం జిల్లా సమికృత కార్యాలయాల భవనం, కలెక్టర్ ఆఫీస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని, అలాగే అక్కడ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, విధిలు నిర్వహించే ఉద్యోగులు నిత్యం అర్. టి. సి బస్సులో ప్రయాణం చేస్తారు. అక్కడ సరైన బస్ స్టాప్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

అలాగే భద్రాచలం, మణుగూరు వైపు నుండి కలెక్టర్ ఆఫీస్ వద్ద దిగాల్సిన ప్రయాణికులు కోత్తగూడెం టికెట్ తిసుకోవాల్సివస్తుంది. అలాగే కోత్తగూడెం పైపు నుండి కలెక్టర్ ఆఫీస్ వద్ద దిగాల్సిన ప్రయాణీకులు పాల్వంచ టికెట్ తీసుకోవాల్సివస్తుంది. కనుక టికెట్ ను కెవలం నవభారత్ వరకు మాత్రమే చార్జీ చేసి కలెక్టర్ ఆఫీస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని, భద్రాచలం వాసి యువ రాజీకీయ నాయకులు, గిరిజన సంఘ నాయకులు, లా విద్యార్ధి అయిన చంద్రకాంత్ నాయక్ , రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యచే భద్రాచలం డిపో మేనేజర్ కి సిఫార్సు చేయించారు. దీని పై అర్.టి.సి వారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# ట్రైబల్ మ్యూజియంను ఆకర్షించేలా ముస్తాబు చేయాలి.

● ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 30:ముక్కోటి ఏకాదశి సమీపిస్తున్నందున తప్పని సరిగా ట్రైబల్ మ్యూజియం నకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసి మ్యూజియం ను విద్యుత్ కాంతులతో విరాజిల్లేలా సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోని మ్యూజియమును పర్యాటకులు ఆకర్షించేలా ముస్తాబు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను సందర్శించి జరుగుతున్న పనులను సంబంధిత ట్రైబల్ మ్యూజియం కమిటీ సభ్యులతో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 9, 10 తేదీలలో సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం జరుగుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున వారు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించేలా భద్రాచలం పట్టణంలోని ముఖ్య కూడళ్ళలో మరియు మ్యూజియం ఎదురుగా మ్యూజియం సంబంధించిన స్వాగత బోర్డులు ఏర్పాట్లు చేయాలని, పర్యాటకులు మ్యూజియం సందర్శించడానికి వచ్చినప్పుడు సాంప్రదాయకమైన దుస్తులు ధరించిన స్త్రీలు స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మ్యూజియంలో ట్రైబల్ కు సంబంధించిన పాతకాలపు వస్తువులు మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే వెంటనే చేపట్టాలని, పాతకాలపు ఇండనిర్మాణం లో కొండరెడ్ల కుటుంబాలకు సంబంధించిన గృహోపకరణాలు (సామానులు) అమర్చాలని, పర్యాటకులు సెల్ఫీ దిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పర్యాటకులు మ్యూజియమును సందర్శించి తన్మత్వయం చెందేలా పూర్తి స్థాయిలో విద్యుత్ దీపాలతో అలంకరించాలని, బోటింగ్ షికారు మరియు ట్రైబల్ కల్చర్, క్రీడా స్థలాలలో ఏమైనా మైనార్టీ పేర్లు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, ఐటీసీ జిఎం చంగల్ రావు, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, డిఇ హరీష్, మలేరియా అధికారిని స్పందన, జేడీఎం హరికృష్ణ, ఈవో జిపి శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నులకు దేశ సంపద దోచిపెట్టడమే బిజెపి లక్ష్యం

● అంబేద్కర్ను అవమానపరిచిన అమిత్ షా కు కేంద్రమంత్రిగా కొనసాగే అర్హత లేదు
● సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న



సికె న్యూస్, పినపాక నియోజకవర్గ డిసెంబర్ 30,సంపన్నులకు దేశ సంపద దోచిపెట్టడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. సోమవారం పినపాక మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో నిరసన తెలియజేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన నినాదాలు చేశారు. పార్లమెంట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసించారు.

అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అమిత్ షా వ్యాఖ్యలు మనువాద సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు నష్టం కలిగించే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని , పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా దిగజారి మాట్లాడారని మండిపడ్డారు. ఎలాంటి రాజ్యాంగ వ్యతిరేకి హోం శాఖ మంత్రిగా కొనసాగి అర్హత లేదన్నారు. దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వ జోక్యం వద్దని, హిందువులే అధిపతులుగా ఉండాలని ప్రచారం చేస్తున్న మతోన్మాదులు చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, నట్టి శంకరయ్య, మడివి జోగయ్య, పాయం శంకర్, బాడిష నరసయ్య, దడిగల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబంనికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) ,డిసెంబర్ 30,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి మండలం ప్రతి గ్రామం లో నివసించే పేద ప్రజలు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదా ప్రజలందరికీ ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని అదే విధంగా ప్రజా పాలన దరఖాస్తులు కొంతమంది కొంతమంది గ్రామ పంచాయతీ కార్యదర్శి మున్సిపాలిటీ లో కూడా కొంత మంది దరఖాస్తులు ఇవ్వలేదు ఇవ్వనటువంటి దరఖాస్తులను మరల తీసుకోవాలని అవకాశం కల్పించాలని సంవత్సర కాలం పూర్తి అయిన ఆరోగ్యానికి పథకాలను అమలులో భాగంగా ప్రజా పాలన కింద అర్హులైన వారి నుండి వారి నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసింది చాలా మంది దరఖాస్తుదారుల కు పేద మధ్య తరగతి కుటుంబాలకు సంక్షేమ ఆరు గ్యారంటీలు పథకం అందడం లేదు అట్లాంటి దరఖాస్తుదారులను గుర్తించి వారందరికీ ఆరోగ్యారంటీల పథకాల అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కోరినారు.

# టి యు సి ఐ పినపాక మండలం నూతన కమిటీ ఎన్నిక

నూతన అధ్యక్షులుగా చంటి,



సికే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 30, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్( టి యు సి ఐ) పినపాక మండల నూతన కమిటీ ఎన్నిక. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ పినపాక మండల నూతన కమిటీని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా సహాయ కార్యదర్శి జి. ముత్తయ్య తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ:

గౌరవ అధ్యక్షులుగా ఆర్. మధుసూదన్ రెడ్డి.

సలహాదారుగా రవి, అధ్యక్షులుగా డి. చంటి, ఉపాధ్యక్షులుగా కే.తిరుపతి, నాగరాజు, కార్యదర్శి గా రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా బాలరాజు, లక్ష్మయ్య, కోశాధికారిగా ఎం. సతీష్, కమిటీ సభ్యులుగా వెంకన్న, స్వామి, సంపత్, సమ్మయ్య, రామనాథం, సుమన్, మౌనిక, కన్నయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధిగా పనిచేసి, కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలిని సూచించారు.

# వైన్ షాపులో దొంగతనానికి వచ్చి మద్యం తాగి ఆ షాపులో నిద్రించిన దొంగ

డిసెంబర్ 30,( సీ కే న్యూస్)చేగుంట : నర్సింగ్ పట్టణ కేంద్రం లోని కనకదుర్గ వైన్స్ లో .ఆదివారం రాత్రి వైన్ షాపు మూసేసి ఇంటికి వెళ్లిన యజమాని.

దొంగతనానికి వచ్చి దొంగ కౌంటర్ లో ఉన్న నగదు, మద్యం బాటిళ్లు ఓ సంచిలో మూట కట్టుకున్న దొంగ.దొంగతనం తర్వాత వెళ్ళేటప్పుడు ఫుల్లుగా మద్యం తాగడంతో మత్తులోనే నిద్రపోయినడు .సోమవారం షాపు యజమాని తెరిచి చూడగా వైన్ షాపులో నిద్రపోయి ఉన్న దొంగ.చూసి పట్టుకొని నర్సింగ్ పోలీస్ లకు అప్పచెప్పడం జరిగింది,పోలీస్ లు కేసు నమోదు చేసారు,



# కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30.** పూసుకుంట గ్రామంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు ముఖ్యంగా కరెంటు, రోడ్డు, వ్యవసాయానికి సంబంధించిన పనులు ఫారెస్ట్ క్లియరెన్స్ కొరకు ప్రతిపాదనలు పంపినందున ఆ గ్రామాల లోని గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పనులు ప్రారంభించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం తన చాంబర్లో హార్టికల్చర్, అగ్రికల్చర్, కరెంటు, ఫారెస్ట్ అధికారులతో ఆ గ్రామంలో కల్పించవలసిన మౌలిక వసతుల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా గ్రామస్తులు కోరిన విధంగా రోడ్డు సౌకర్యం, పంటలు పండించుకోవడాని కి కరెంటు సౌకర్యం, బోర్లు వేయడానికి ప్రతిపాదించి నందున తప్పనిసరిగా రోడ్డు క్లియరెన్స్ కి ప్రతిపాదనలు సమర్పించి నందున ఆర్ అండ్ బి అధికారులు ఈనెల 31 నుండి రోడ్డు పనులు గ్రామంలో నుండి ప్రారంభించాలని, కల్వర్టులు సంబంధించిన పనులు కూడా ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేయాలని అన్నారు.అలాగే ఆ గ్రామంలో నీటి వసతి కొరకు తప్పనిసరిగా బోర్లు, కరెంట్ సరఫరా గ్రౌండ్ వాటర్, విద్యుత్ శాఖ అధికారులు జాయింట్ గా సర్వే చేసి జనవరి 20 వరకు బోర్లు, విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని, ప్రస్తుతం ఉన్న పాత బోర్లు ఏమైనా చెడిపోయి ఉంటే వాటి స్థానంలో రైతులందరికీ సరిపడే విధంగా 14 బోర్లు వేయించాలని అన్నారు. అవసరమైతే సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడానికి కూడా ప్రయత్నించాలని అన్నారు. బోర్లు, కరెంటు సరఫరా అయిన వెంటనే ఐటీడీఏ ద్వారా హార్టికల్చర్ మరియు వ్యవసాయం చేసుకునే 20 మంది రైతులకు ఐటీడీఏ ద్వారా మోటార్లు అందిస్తామని, కరెంట్ సరఫరా చేయడానికి సబ్సిడీ 70% ఉన్నందున మిగతా 30 శాతం ఐటీడీఏ ద్వారా చెల్లించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని, బోరు, కరెంటు సౌకర్యం కలగగానే తమ పొలాల్లో కనీసం రెండు లక్షల ఆయిల్ ఫామ్ చెట్లు వేయించి, అంతర్ పంటలుగా జొన్న, కొండ జొన్నలు, బొబ్బర్లు, పొలం గట్ల వెంట వెదురు వేసుకునేలా వ్యవసాయ అధికారులు వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, మునగ చెట్లు, ఇతర పండ్లకు సంబంధించిన చెట్లు వేసే విధంగా సూచించాలని అన్నారు. అధికారులందరూ సమన్వయంతో మంత్రివర్యులు చెప్పిన విధంగా వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కరెంటు ఎస్సీ మహేందర్ రెడ్డి, ఏడి వెంకటరత్నం, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, డీఏవో బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్.

- రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఉన్న రైతులకు రైతు భరోసా కల్పించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,**రైతులకు రుణమాఫీ రెండు లక్షల లోపు ఉన్నారు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదు కావున పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి. 2 లక్షల పై ఉన్న రైతులకు కొంతమంది రైతులు బ్యాంకులో పై డబ్బులు జమ చేసినప్పటికీ రుణమాఫీ వర్తించని వైనం

బ్యాంకు అగ్రికల్చర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రైతులు వరించని రుణమాఫీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇలాంటి షరతులు లేకుండా రైతు భరోసా కల్పించాలి ఇలాంటి షరతులు లేకుండా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సేన రాష్ట్ర నాయకులు ఆంగోత్ నాగేశ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ యువసేన జిల్లా అధ్యక్షులు ప్రతాప్ పాల్వంచ మండల యువసేన అధ్యక్షులు విద్యాసాగర్ లక్ష్మీదేవి మండలం యువ సేన అధ్యక్షులు గణేష్ బాదావత్ బిచ్చ నాయక్ రాజా వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

# పివి కాలనీ సింగరేణి కంపెనీ క్వార్టర్స్ కు కౌన్సిలింగ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,** మణుగూరు ఏరియాలోని పివి కాలనీలో సింగరేణి కంపెనీ క్వార్టర్ ఎలాట్మెంట్ ప్రక్రియ సోమవారం నాడు జిఎం కార్యాలయ ఎస్ఓ టు జిఎం ఛాంబర్ నందు హౌస్ ఎలట్మెంట్ కమిటీ ద్వారా నిర్వహించబడినది.

ఏరియా సింగరేణి హౌస్ ఎలట్మెంట్ కమిటీ సభ్యులు ఏరియా జనరల్ మేనేజర్ జి దుర్గం రామ చందర్ ఆదేశాల మేరకు పివి కాలనీలోని పర్యటించి డి- టైప్ క్వార్టర్స్ కండిషన్లను పరిశీలించగా మొత్తం క్వార్టర్లలో 70 క్వార్టర్స్ నివాసయోగ్యంగా లేవని అధికారులు గుర్తించి వాటిని డిస్మాంటిల్ చేయాలని నిర్ణయించడమైనది. వీటిలో అధికారికంగా నివాసముంటున్న ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా స్పెషల్ డి, డి, టి2 క్వార్టర్స్ కేటాయింపు కొరకు సోమవారం నాడు కౌన్సిలింగ్ కొరకు 14 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో 8 మంది ఉద్యోగులు అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ క్వార్టర్స్ తీసుకొనుటకు అంగీకరించదం వీరి సీనియారిటీని పరిగణలోకి తీసుకొని ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను అధికారికంగా కేటాయించడం జరిగిందని డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేయడమైనది.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి.శ్యామ్ సుందర్ , ఏజి ఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఏఐటియూసి యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐ ఎన్ టి యూ సి యూనియన్ నాయకులు గట్టయ్య , పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి.

- అంబేద్కర్' పై అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవహేళన చేయడమే.
- వామపక్షాల జిల్లా నేతలు..బస్టాండు సెంటర్లో నిరసన.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 30,** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెద్కరును అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, తక్షణమే పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల జిల్లా నేతలు డిమాండ్ చేశారు. వామపక్షాల జాతీయ కమిటి పిలుపుమేరకు దేశ వ్యాపితంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండు సెంటరులో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, చంద్రన్నవర్గం నాయకులు కందగడ్ల సురేందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ముద్దా బిక్షం, మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజ్యాంగంపట్ల గౌరవం లేదని, రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి ఆంతర్యం అమితాషా వ్యాఖ్యలతో బహిర్గతమైందన్నారు. అంబేద్కర్, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. అమితాషా వ్యాఖ్యలపై స్పందించాల్సిన ప్రధాని తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల నాయకులు కంచర్ల జమలయ్య, ఏజే రమేష్, భూక్యా శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, రేపాకులా శ్రీనివాస్, ధర్మరాజు, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, హరికృష్ణ, ఖయూమ్, ఉమర్, మోకాళ్ళ రమేష్, వీరభద్రం, వీరన్న, కుంజా కృష్ణ, రెడ్డి, లక్ష్మి, ఉప్పరబోయిన రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఉమ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం.

- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.
- నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..
- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,**సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించ బడుతాయని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు, అధికశబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పోలీసుల వారి సూచనలు, నిబంధనలు....**

1) డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది..

2)డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం అని తెలిపారు.

3)మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం. వాహనాలు ఇష్టాను సారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధించ బడుతుంది.

4) ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులపై, రాళ్లు వేయడం, అద్దాలను పగల గొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

5)మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

6) న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

7) మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసి వేయాలి. మైనర్ల. కు మద్యం అమ్మకూడదు.

8) బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

9) మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టు బడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.

పై అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లం ఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించు కోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.



# గైనకాలజిస్టు, పిడియాట్రిస్ట్ వైద్య నిపుణుల నియామకం చేపట్టాలి.

ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.




**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 30,**సంస్థ ప్రగతి కోసం కష్టించి పని చేసే ఉద్యోగ వారి కుటుంబ సభ్యులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే మణుగూరు సింగరేణి ఆసుపత్రి నందు రెండు నెలలుగా ప్రసూతి వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణుల సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆ వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలిపారు. ఏరియా నందు రోజు రోజుకు పెరుగుతున్న యువ ఉద్యోగులు , మహిళా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల అరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ గైనకాలజిస్ట్, పిడియాట్రిస్ట్ వైద్యులను ఆసుపత్రి నందు పూర్తి స్థాయిలో నియమించి వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో సంబంధిత వైద్యుల వారీ వ్యక్తిగత కారణాల వల్ల వైద్య సేవలు అందించడానికి రాకపోవడం బాధాకరమని తెలిపారు. గైనకాలజిస్టు, పిడియాట్రిస్ట్ వైద్య సేవలు పొందేందుకు మణుగూరు ఆసుపత్రి నుంచి కొత్తగూడెం సింగరేణి వైద్యశాలకు వెళ్ళే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. టి బి జి కె యస్ గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న సమయంలో నిమ్స్ టారిఫ్ కింద లోకల్ యుటి లైజెషన్ పై వైద్య నిపుణులను నియమించాలని యాజమాన్యం తో మాట్లాడి నియమించిన దాఖలాలు లేకపోలేదని తెలిపారు.. సంస్థ ప్రయోజనాలు,,ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల అరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గైనకాలజిస్టు, పిడియాట్రిస్ట్ వైద్యుల నియామకాలు త్వరితగతిన చేపట్టాలని అయన తెలిపారు.

# గంజాయి వేటలో పోలీసులు

– డాగ్ స్క్వాడ్ రీనా తో తనిఖీలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,**గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా సోమవారం అశ్వాపురం మండలంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రీనా తో పోలీసులు ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. మండలంలో గంజాయి సప్లై చేస్తున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు చెప్పట్టినట్లు అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో అనుమానిత గంజాయి సేవించే వ్యక్తుల ఇండ్లను గంజాయి దాచిపెట్టేందుకు అవకాశం ఉన్న పొదలు పెరిగివున్న ఖాళీ స్థలల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రీనా తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని వారికి ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించడం లో ప్రజలు, యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మండలంలో గంజాయి మూలాలను తొలగించడం కోసం అశ్వాపురం పోలీసులు పటిష్ఠంగా పని చేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా సమస్యల పై స్ట్రక్చర్ సమావేశం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,

మణుగూరు ఏరియా జియం కార్యాలయ కాన్ఫిరేన్స్ హాల్ లో మంగళవారం ఏరియా ఉన్నత అధికారులు, ప్రతినిధ్య సంగమైన ఐఎన్ టి యూసి యూనియన్ ప్రతినిధులతో సోమవారం జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల పురోగతి పై సమీక్షా జరపడంతో పాటు ఏరియాకు సంబందించిన వివిధ అంశాల పై స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అధ్యక్షతన జరిగిన ఇట్టి స్ట్రక్చర్ సమావేశం లో ప్రతినిధ్య సంఘం ఐఎన్‌టి యూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ ఈ క్రింద అంశాలను యజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.



**చర్చకు వచ్చిన విషయాలు**

1. వివిధ గనులు మరియు విభాగాల్లో మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్ సుపర్వైజర్ల కొరత వాటిని ఫాస్ట్ ట్రాక్ ప్రాతిపదికన భర్తీ చేయాలి.
2. ఎంత మంది క్వార్టర్ లేని ఉద్యోగులకు హెచ్‌ఆర్ఏ చెల్లిస్తున్నారు మరియు క్వార్టర్స్ యొక్క స్థితి వివరాలు మరియు క్వార్టర్స్ మార్గదర్శకాలను మార్చాలి. టౌన్‌షిప్‌లో ఉద్యోగేతరులు క్వార్టర్లు కేటాయించ కూడదు. పాత క్వార్టర్‌ల స్థానంలో ఆధునిక మరియు బహుళ అంతస్తుల క్వార్టర్‌లను నిర్మించాలి.
3. కమ్యూనిటీ హాల్ లో డైనింగ్ హాల్ నందు ఫాల్స్ సీలింగ్ మరియు సరిపడా ఫ్యాన్‌లు మరియు లైటింగ్ ఏర్పాటు చేయాలి.
4. ఏరియా ఆసుపత్రిలో సరిపడినంత వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది నియమించవలెను.
5. స్థూల నిర్లక్ష్యము వలన జరిగే ప్రమాదాలకు మాత్రమే ఛార్జ్ షీట్లు జారీ చేయాలి. ఛార్జ్ షీట్లు జారీ చేయబడితే, విచారణను ఫాస్ట్ ట్రాక్ ప్రాతిపదికన పూర్తి చేయాలి మరియు క్రమశిక్షణా చర్యల ప్రక్రియ కింద పదోన్నతులు నిలిపివేయకూడదు.
6. పివి కాలనీలలో అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయాలి. అలాగే మైన్స్ రూల్ 1955 ప్రకారం ఆరోగ్యం, పరిశుభ్రత మరియు సంక్షేమ కార్యక్రమములు నిర్వహించవలెను. కాలనీలలో %=ా% వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి.
7. పికేఓసి నందు హౌల్ రోడ్ల యొక్క పరిస్థితి మెరుగు పర్చవలెను. ఎల్ ఎం వి కోసం ప్రత్యేక రహదారులను ఏర్పాటు చేయవలెను. సరిపడ లైటింగ్ ఏర్పాటు చేయవలెను. దుమ్ము ధూళి నియంత్రించ వలెను. హెచ్ ఈ ఎం ఎం మొదలైన వాటిలో భద్రతా ఫీచర్లు మొదలైనవి ఏర్పాటు చేయవలెను. పికేఓసి నందు అన్ని కార్యాలయ గదులకు ఫర్నిచర్ మరియు ఏ సీ లు ఏర్పాటు చేయవలెను.
8. కె సి హెచ్ పీ యొక్క ఆర్ ఓ బి అండర్ బ్రిడ్జి వద్ద మరమ్మత్తులు మరియు భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలి.
9. కాలనీలు, గనులు మరియు విభాగాలలో కోతులు మరియు కుక్కల సమస్యలను పరిష్కరించాలి.
10. పీకే ఓ సి -4 గని నందు సేఫ్టీ అండ్ వర్క్‌మెన్ కమిటీని ఏర్పాటు చేయాలి మరియు పీకే ఓ సి -%×ు% క్యాంటీన్‌లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయవలెను.


అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రసంగిస్తూ.. యాజమాన్యం మరియు కార్మిక సంఘాల మధ్య సుహృద్భావం, సమన్వయం ఉంటే పారిశ్రామిక ప్రశాంతత ఏర్పడి నిరాటంకంగా ఉత్పత్తి జరుగటాని కి ఎంతగానో దోహద పడుతుంది కాబట్టి ఈ స్ట్రక్చర్ సమావేశంలో ప్రతినిధ్య సంఘం తెలిపిన ఏజండా అంశాలకు తగు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించ బడేందుకు ఆయా విభాగాల అధికారులకు ఆదేశించటం జరుగుతుందని జనరల్ మేనేజర్ గారు తెలియజేశారని అధికార ప్రతినిధి మరియు డిజిఎం పర్సనల్ ఎస్ రమేశ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ , ఏజిరఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్ , పిఓ %-% పికేఓసి టి. లక్ష్మీపతి గౌడ్ , డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్, డిజిఎం (ఐఈడ్నీ) కే. వెంకటరావు , డిజిఎం (కేసిహెచ్‌పి) మధన్ నాయక్ , ఏరియా రక్షణ అధికారి వెంకటరామ రావు, డివై.సిఎంఓ మేరీ కుమారి , ఎస్ఈ (ఈ, ఎం) ఎన్ మధుసూదన్, డివై.ఎస్ఈ (ఈ,ఎం) శోభన్ బాబు, ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , రీజినల్ సెక్రటరీ ఆల్బర్ట్, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, ఐఎన్‌టియూసి స్ట్రక్చర్ కమిటీ సభ్యులైన ఎస్. గట్టయ్య, ఎండి. షాబుద్దీన్, ఎస్‌కే. అబ్దుల్ రావూఫ్, ఎస్. రాములు, పి. రామారావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి వి రామేశ్వర రావు , తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే తేదీ ని పొడిగించాలి

**ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్**

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 30,



ఇందిరమ్మ ఇండ్ల సర్వే తేదీ ని పొడిగించాలి ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ రాష్ట్ర ప్రభుత్వం ని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెట్టిన ప్రజాపాలన లో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనేక ఇబ్బందులు వస్తున్నాయి అని ఇందులో అనేక మంది పేర్లు మిస్ అయ్యాయని యాప్ లో కూడా ఇంటి పేర్లు తప్పు గా ఉన్నాయి వాటిని మరియు మిస్ అయిన వాటిని సరిచేయలాని అదే విధంగా ఆడిట్ చేసిన తరువాత రీ ఎడిటింగ్ ఆప్షన్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం ఆన్లైన్ చేయడం లో లోపాల వాళ్ళ పేర్లు ఎంటర్ కానీ వారి కోసం నూతన దరఖాస్తులను పెట్టుకొని విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని వాటి కోసం వెంటనే తహశీల్దార్, యం. పి. డి. ఓ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## విద్యార్థులు విద్యను పెంపొందించుకోవాలి :

## మండల విద్యాధికారి,నీరజ



డిసెంబర్ 30( సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల కేంద్రం లో మండల్ లెవల్ సోషల్ టాలెంట్ టెస్ట్ పట్టణ కేంద్రంలోని గీతా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి టీ, నీరజ హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని భవిష్యత్తులో జరిగే కాంపిటేషన్ పరీక్షలకు ఇది ఉపయోగపడుతుందన్నారు, మండల స్థాయిలో గెలుపు పొందిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ పి. శ్రీనిజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడియారం,
, ద్వితీయ శివ తేజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట ,
తృతీయ అక్షయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడియారం విద్యార్థులు,
తెలుగు మీడియం నుండి ప్రథమ,నాగ చైతన్య, ద్వితీయ,అరవింద్
తృతీయస్థానం,శిరీష ముగ్గురు విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరీంనగర్,పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి నీరజ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గీతా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కల్పన, కరస్పాండెంట్ ప్రసాద్,చల్లా లక్ష్మణ్,పెంటా గౌడ్, నరసింహ రావు, యాదగిరి, నరసింహారెడ్డి, పద్మ, సురేష్, ,విఠల్ రెడ్డి నంగునూర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ రిపోర్టర్ల పై చర్యలు తీసుకోవాలి.

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకి కొత్తగూడెం జర్నలిస్టుల వినతి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రిపోర్టర్లమంటూ చలామణి అవుతున్న నకిలీల పై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి కొత్తగూడెం జర్నలిస్టులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం తో పాటు ఇతర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికలు వంటి సామాజిక మాధ్యమాలను అడ్డుపెట్టుకొని రిపోర్టర్లంటూ ముసుగు ధరించి తిరుగుతూ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కోరారు. అదే విధంగా జిల్లా ప్రెస్ క్లబ్ పేరుతో ఈ నకిలీ విలేకరులు వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై నకిలీ రిపోర్టర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిజమైన జర్నలిస్టులు ఆధారపురితంగా అవినీతి, అక్రమాల పై వార్తా కథనాలు ప్రచురించి సమాజానికి మేలు చేసేవారని, కానీ కొందరు నకిలీ జర్నలిస్టుల వల్ల అసలైన జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇకపై ఎవరైనా అనుమతి లేని యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికల పేర్లతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్, పండుగ రేశ్వంత్,చావా పాపారావు, దాట్ల రవీందర్ నరసింహారావు, ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు,పోలీస్ అధికారుల సూచన...



బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్...

సి కె న్యూస్ బూర్గంపహాడ్ షౌకత్ అలిబీ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలు పాల్వంచ డిఎస్పి సతీష్ సిఐ వినయ్ కుమార్ సారధ్యంలో 2025 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేది రాత్రి నిర్వహి%శీ%చుకొను వేడుకలను ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పనిసరి చేయటమైనది.
కావున ప్రజలు ఈ విషయాన్నీ గుర్తించి పోలీసులకు సహకరిస్తూ,పోలీసు విధించే కఠిన చర్యల నుంచి దూరంగా వుండాలని జిల్లా ఎస్పీ పాల్వంచ డిఎస్పి సతీష్ సిఐ వినయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఎస్ఐ రాజేష్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
మండల ప్రజలకు సూచనలు, అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేవు.రాత్రి 11 గంటల తరువాత వాహనములు నడుపు వ్యక్తి అతి వేగంగా,అజాగ్రత్తగా వాహనము నడపరాదు. వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ నడపరాదు.మద్యం సేవించి వాహనములు నడపరాదు. ప్రధాన రహదారులు అయిన సారపాక లక్ష్మీపురం బంజర బూర్గంపహాడ్ మండల పరిధిలో హైవే రోడ్డు, గ్రామాలలో సిసి రోడ్లపై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును. రోడ్డువైపు అనుమతించబడదు.
గు%శీ%పులు గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనలపై తిరగరాదు.
హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.
డిసెంబర్ 31వ తేది రాత్రివేళ మండలం లో గస్తీ ముమ్మరంగా వుంటుంది.
ప్రత్యేక హెచ్చరిక.
మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై చర్యలు తీసుకోన బడును. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హొరెత్తి%శీ%చడం, అతి వేగంతో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్దులకు, చిన్న పిల్లలకు, రోగులకు ఇబ్బంది కలుగుతుంది,కావున ఇలాంటి వాటికీ పాల్పడితే తగిన చర్యలు తీసుకోనబడును.
పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణం లో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదములకు లోను కాకుండా జరుపుకోవాలని ఎస్ ఐ రాజేష్ విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ఐ రాజేష్ తెలిపారు...

## సోషల్ ప్రతిభ పరీక్ష ప్రభుత్వ పాఠశాల నార్సింగ్ లో



డిసెంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట : సోమవారం నాడు నార్సింగి ప్రభుత్వ పాఠశాలలో మండలస్థాయి సాంఘీక శాస్త్ర ప్రతిభ పాటవం పరీక్ష నిర్వహించారు ఈ పరీక్ష విద్యార్థులకు ఉపయోగకరం, ఇలా మండల స్థాయి పరీక్షలు నిర్వహించడంలో బాలికలకు బాలురకు, అవగాహనతోపాటు, జనరల్ నాలెడ్జ్, పెరుగుతుంది, ఇట్టి కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు పూర్ణ చంద్ర రావు, ఎం ఎన్ ఓ రామకృష్ణ,మండల సోషల్ కన్వీనర్ రమేష్,భాస్కర్,ప్రసాద్ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సీ.ఆర్.టీ ల అర్ధనగ్న ప్రదర్శన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,భద్రాచలం ఐటిడిఏ ఎదుట ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు టీచర్స్ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 11వ రోజుకు చేరుకుంది. రోజు వారి నిరసనలో భాగంగా పురుష ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ లకు ఉద్యోగ భద్రతను కల్పించాలని, తమ సర్వీసులను క్రమ బద్ధీకరించి ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం కృషి చెయ్యాలని డిమాండ్ చేశారు. మహిళ సీఆర్టీ లకు వేతనంతో పాటు 180 రోజుల ప్రసూతి సెలవుల ను వర్తింప చేయాలని, ప్రమాదాల బారిన పడి ప్రణాళిక కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. సీఆర్టీ లకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించి 61 సంవత్సరాలు నిండిన సీఆర్టీ లకు 25 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలన్నారు.

## ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా నాగారం మాజీ ఎంపీటీసీ బెలీదే నాగేశ్వర్ ప్రమాణస్వీకారం.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 30.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.
దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం.
మండల.పట్టణ.యువజన నూతన కమిటీల ప్రమాణస్వీకారం మహోత్సవానికి.ముఖ్యఅతిథిగా.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.
వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు బెలిదే నాగేశ్వర్ సునీత.మరియు నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని సాధారణంగా ఆహ్వానించి. గజమాలతో సత్కరించినారు. ఎమ్మెల్యే సమక్షంలో ఆర్యవైశ్యుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేసినారు.
ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల కోసం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసిందని.
. ఆర్యవైశ్యులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవా కార్యక్రమాలలో పాల్గొని.
వారు వంతు సహాయం చేయాలని అన్నారు. నూతనఅధ్యక్షులుగా ఎన్నికైన బెల్లీదే నాగేశ్వర్ మాట్లాడుతూ. . ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పాటుపడతానని . వారికి అందుబాటులోఉంటానని మాట్లాడినారు. కమిటీ సభ్యులను శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసినారు.
ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు అమరవాది లక్ష్మి నారాయణ. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ . జిల్లా మహిళా ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు వీణ. మరియు బెలిద శ్రీను. అమరేందర్ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త గజ్జల అమరేందర్. సంతోష్ కుమారి. కమిటీ సభ్యులు సంతోష్. గౌరిశెట్టి రంజిత్ కుమార్. గజ్జల శ్రీధర్. చిన్నం సత్యం. చీకటిమల్ల ఉదయ్. చీకటిమల్ల రాజు. రావుల శివ. బెలిదే సంతోష.
ఈ కార్యక్రమంలో భరత్ .విక్రమ్.
చీకటిమల రాములు బచ్చు శ్రీను కొడితల నాగరాజు.రఘు చీకటిమల్ల హరి. వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం.

- "కుంటుపడుతున్న ఏజెన్సీ విద్య పైన ఆందోళన వ్యక్తం చేసిన సంఘాలు.."
- " విద్యార్థుల జీవితాలను నాశనం చేసే హక్కు అధికారులకు ఎవరిచ్చారని మండిపాటు."
- "ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి, డిడిల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్.."
- "నాలుగు నెల్ల నుండీ పాఠశాలలు మూతపడితే ఏమి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు."
- ఏజెన్సీ డి ఎస్సి నిర్వహించాలి..
- "ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలి.."



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీ ఏ అధికారులు ఏజెన్సీ విద్యను నాశనం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీ శాఖా విశ్రాంతి భవనం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు అయిన ఉయిక శంకర్, పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా గిరిజన విద్యను భ్రష్టు పట్టిస్తోందని అన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక ఒక్కోటి మూత పడుతు న్నాయన్నారు. పదుల సంఖ్యలో విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయుల నియమించడం లేదన్నారు. వెంకటాపురం మండలం లోని ముత్తారం, కలిపాక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయని విద్యా శాఖా అధికారి పైన మండిపడ్డారు. రెండు పాఠశాలలో 50 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గత నాలుగు నెల్లుగా ఉపాధ్యాయులను నియమించ కుండా విద్యకు దూరం చేసిన దుర్మార్గుడు విద్యాశాఖ అధికారి అని అన్నారు. ఏజెన్సీ కి పట్టిన దరిద్రం అన్నారు. గిరిజన విద్యను దిగజార్చిన నయ వంచకుడు అన్నారు. విద్యా శాఖా అధికారి చేసిన తప్పులను ప్రాజెక్ట్ అధికారి సమర్థించడాన్ని ఏజెఏసి తీవ్రంగా తప్పు పట్టింది. 317 జి ఓ ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల కారణంగా ఏజెన్సీ విద్య మరింత పతనావస్థకు చేరువయిందన్నారు. నాణ్యమైన ఆంగ్ల విద్య దేవుడెరుగును కనీసం నాసిరకం విద్యకు ఆదివాసీ బిడ్డలు నోచుకోవడం లేదని విమర్శించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలే అధికంగా ఉన్నాయన్నారు. ఏజెన్సీ విద్య కుంట పడడానికి ప్రాజెక్ట్ అధికారి చేతగాని తనమే అన్నారు. నాగారం గిరిజన సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో ని 29 పాఠశాలలు మూతపడడం తో ఆదివాసీ గిరిజన బిడ్డల బ్రతుకులకు తెరపడేలా చేసింది అధికారులే అన్నారు. ఉపాధ్యాయులు కావాలని అడిగితె ప్రజా ప్రతినిధి పైన కేసు పెట్టిన నియంత అన్నారు.నియంతలు ఎప్పుడు ప్రజలకు సేవ చేయలేరన్నారు. గిరిజన విద్యా ద్రోహిగా ఆదివాసీ సంఘాలు అభివర్ణించాయి. పాఠశాల పైన ఎటువంటి పర్యవేక్షణ లేదన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. పని సమయాల్లో చరవాణి తో కాలక్షేపం చేస్తున్నారని తెలియజేసారు. ములుగు వెలుగు యాప్ ని మళ్ళీ పునరుద్దరించాలని కోరినారు. గిరిజన విద్య నాశనం అవుతున్నా జిల్లా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు కావాలని ఆదివాసీలు ధర్నాలు చేస్తూ ఉంటే మంత్రి మౌనం దేనికి సంకేతం అని నిలదీశారు. ఆదివాసీ బిడ్డల బ్రతుకులను బలి చేసిన ప్రాజెక్ట్ అధికారి, డిడి ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ఏజెన్సీ డి ఎస్సి నిర్వహించాలన్నారు. సి ఆర్ టి నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలన్నారు. పతనం అవుతున్న ఏజెన్సీ విద్య పైన జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు... ఏజెన్సీ విద్య బలోపేతం కొరకు ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీ ఏ ను వేలమంది తో ముట్టడిస్తామని హెచ్చరించారు..జి ఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యమకారులకు సన్మాన ప్రశంస పత్రం అందజేత.

## ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 30.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో. ఉద్యమకారులకు ప్రశంసా పత్రలు అందజేసినారు. జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య అధ్యక్షతన.. రాష్ట్ర ఉపాధ్యక్షులు. జిల్లా ఇన్చార్జి. జోగు అంజన్న సమక్షంలో. . సన్మాన ప్రశాంత పత్రాలు. అందుకున్న వారు.
రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి .ఉపాధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ.ప్రధాన కార్యదర్శి బత్తిని రవి. జిల్లా కార్యవర్గ సభ్యులు కదిరేని స్వామి. జిల్లా సంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం. ఉద్యమకారుల ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎదురుగాట్ల పెద్ద యాదగిరి. ఎదురుగట్ల చిన్న యాదగిరి. ఎదురుగట్ల లక్ష్మయ్య.ఎదురుగట్ల సందయ్య.ఎదురుగట్ల భాస్కర్. యాదమ్మ. అబ్బాస్.అంజమ్మ.ఇందిరా.మంగమ్మ.పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు..

- నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి...
- కొత్తకోట సీఐ రాంబాబు



**పెబ్బేరు డిసెంబర్30 (సి కే న్యూస్)**డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలుంటాయని సోమవారం కొత్తకోట సీఐ రాంబాబు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కొత్తకోటతో పాటు వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు,శ్రీరంగాపూర్ పెద్దమందడి,ఖిల్లా ఘనపూర్ నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజామున 4 గంటల వరకు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 50 మంది ట్రాఫిక్ సిబ్బంది నాలుగు టీంలుగా ఏర్పడి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరూ మద్యం సేవించి వాహనం నడపరాదని, నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మద్యం తాగిన తర్వాత రాత్రి సమయంలో బయటికి వెళ్లాలి అనుకుంటే మద్యం సేవించని వారిని డ్రైవర్ గా పెట్టుకొని వెళ్లాలని సూచించారు. కొత్తకోట సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ రాంబాబు సూచించారు.

# మైనింగ్ అక్రమాలకు అనుకూల సమయాన్ని తేల్చి చెప్పిన తహశిల్దార్..

- "అధికార ప్రభుత్వ పనితీరును కించపరిచేలా మండల రెవెన్యూ అధికారి పనితీరు"
- "గిరిజన షెడ్యూల్ ప్రాంతాలలో "భలే" ఎమ్మార్వో"
- "పగలు అధికారులకి.! రాత్రి అక్రమార్కులకి టైం తహశిల్దార్ కేటాయింపు.?"
- "దొరికిన వాడే దొంగ.."
- "సోషల్ మీడియాలో హల్చల్ అవుతున్న ఎమ్మార్వో వాయిస్ రికార్డ్"

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్.."**ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో ఉన్నత అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఒక అధికారి..... తహశిల్దార్ హొదాకే' అవమానం కలిగించేలా మైనింగ్ అక్రమాల విషయంలో తన అసమర్థతను గుర్తించలేని ఉన్నత అధికారి. మైనింగ్ అక్రమ రవాణా విషయంలో.. తాను ఆపలేక పోతున్నానని.. ఆపలేమని.. నేనే కాదు అధికార ప్రభుత్వం కూడా ఏమి చేయలేదు అనే విధంగా మైనింగ్.. అక్రమాలకు అనుకూల సమయాన్ని మీడియాకే తేల్చి చెప్పిన ఎం.ఆర్.ఓ.. మీడియా సోదరులతో మాట్లాడిన మాట తీరుకు ... వెంకటాపురం మండలంలో జరుగుతున్న మైనింగ్ అక్రమాల వెనకాల అధికార పార్టీ అండదండలు ఉండే ఉంటాయి... అనే ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి...అందుకే కాబోలు, మండల తహశిల్దార్ అడుగులు కూడా వెనకకు పడుతున్నాయి... జిల్లా ఉన్నతాధికారి పర్యవేక్షణ లోపల వల్లే మండల అధికారుల వీరంగ విహార యాత్రకు తెరలేపుతున్నాయి.. వెంకటాపురం మండలంలో రోజులు తరబడి మైనింగ్ అక్రమార్కులు అక్రమాలకు పాల్పడుతున్న సకల ఆధారాలతో నమ్మదగిన సమాచారం అందించినప్పటికీ తన హొదాను మరిచిపోయి .. అధిక అక్రమ సంపాదనకు అలవాటపడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులకు చెక్ పెట్టాల్సిన మండల రెవెన్యూ ఉన్నతా అధికారి ప్రభుత్వ వనరులను దోచుకుంటున్న కీచకులకు సహానుకూలంగా మాట్లాడిన మాట తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..ఇకనైనా మారుమూల గిరిజన ప్రభావిత ప్రాంతాలలో అధికారుల నీడలో జరుగుతున్నటువంటి అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారి దృష్టి అవసరమని గిరిజన సంఘాలు వాపోతున్నాయి...




# నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవు -సీఐ వెంకటేశ్వరరావు



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 30:**పినపాక మండలం ఈ.బయ్యారం సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎవ్వరూ డీజే లు వినియోగించరాదని, రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయడం రోడ్లపై కేకులు కట్ చేయడం లాంటివి చేయరాదని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ
మద్యం తాగి వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిపై చట్టపరంగా చర్య తీసుకుని జైలుకు పంపబడటం తో పాటు వాహనాలు సీజ్ చేయబడునని హెచ్చరించారు.ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ఈవెంట్ పర్మిషన్ ఇవ్వలేదు కనుక ప్రజలందరూ వారి వారి ఇళ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవలెనన్నారు.నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గస్తీ నిర్వహించే పోలీసులకు సహకరించి వారి సూచనలు పాటించగలరన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదని ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘించిన చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని, అదేవిధంగా శాంతి భద్రతల విషయమై ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 100 కి ఫోన్ చేయగలరన్నారు. ఎస్సై రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలి

**అనకాపల్లి, (సి కే న్యూస్)డిశంబరు 30:** అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని, లక్ష్యాలను పూర్తిచేయని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అనుబంధ మరియు సంక్షేమ శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన వివరాలు అధికారులు జిల్లా కలెక్టరు కు వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు యిబ్బందులు కలుగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. ధాన్యం సేకరణలో రైతులనుండి ఎటువంటి పిర్యాదు రాకూడదన్నారు. రబీకి సంబంధించి ఇ పంట నమోదు సక్రమంగా చేయాలని, ప్రతి రైతువివరాలు నమోదుచేయాలని తెలిపారు. ప్రతి రైతు చేత క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని, పంట నష్టపోయినపుడు రైతుకు పరిహారం అందకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పామాయిలు, పట్టు సాగును ప్రోత్సహించాలని తెలిపారు. మన జిల్లాలో పట్టు తలసరి దిగుబడి ఎక్కువగా వస్తుందని, కావున లాభదాయకమైన పంటను సాగుచేసేవిధంగా ప్రోత్సహించాలని, అవసరమైన రైతులకు షెడ్డులు మంజూరుచేయాలని తెలిపారు. మామిడి పంటకు సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్ ను చాలా తక్కువ మంది రైతులు వినియోగించుకొన్నారని, రైతులందరి చేత క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. కె.కోటపాడును పండ్లు, కూరగాయలు క్లస్టరుగాను, దేవరాపల్లి ని మాంస ఉత్పత్తులు(కోళు ,,గొర్రెలు,మేకలు) క్లష్టరుగాను అభివృద్ధి చేయుటకు ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో రైతులకు కావలసిన ఎరువులు సిద్దంగా ఉన్నాయని, వ్యవసాయశాఖకు కేటాయించిన ఎరువులను రైతులకు సక్రమంగా విక్రయించాలని, సబ్సడీపై అంజేసిన ఎరువులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి పశుగణన సక్రమంగా పూర్తిచేయాలని తెలిపారు. పశుగణన ఆధారంగానే భవిష్యత్తులో శాఖకు సంబంధించిన పలు పధకాలు రూపొందించబడతాయని తెలిపారు.

సంక్షేమ శాఖలకు సంబంధించి రేపు పంపిణీ చేయబడుతున్న పెన్షన్లు నూరుశాతం పంపిణీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఉదయం 6 గంటల నుండే ప్రతి ఇంటి గడపకు వెళ్లి సిబ్బంది పెన్షన్లు అందించాలని ఆదేశించారు. పెన్షన్లు ఇంటికి వెళ్లి అందించుటలో నిర్లక్ష్యం వహించినా, పెన్షనర్లనుండి డబ్బులు వసూలుచేసినా తీవ్రచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పెన్షన్లు పంపిణీ పిదప మిగిలిన డబ్బులను వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు.

పదవతరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. వెనుకబడిన తరగతులు, సాంఘికసంక్షేమ, గిరిజన సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్దవహించాలని తెలిపారు. హాస్టలు అధికారులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి చక్కగా చదివించాలని తెలిపారు. పాఠశాలలలో సబ్జెక్టుల వారీగా చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. మండల అభివృద్ధి అదికారులు వసతి గృహాలు, పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రోత్సాహాన్నందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, ఎ.పి.మార్క్ ఫెడ్ జిల్లా మేనేజరు కె. అరుణ, జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహనరావు, జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి డా.బి. రామమోహనరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. రాజేశ్వరి ఇతర అధికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# మౌనమే మన్మోహనుని భాష...

మన్మోహన్ సింగ్... ఆయన ఏం చేసినా... అది ఎప్పుడూ మాటల రూపంలో ఉండేది కాదు.. చేతల రూపంలోనే చూపించేవారు. ఆయన మౌనంగా పనిచేస్తూ ఎక్కడో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించి ప్రపంచదేశాలతో పోటీగా నిలబెట్టారు. ఇలా ఆయన మౌనం ప్రపంపదేశాలకు ప్రమాదంగా మారింది. సింపుల్ చెప్పాలంటే 1986లో ఏర్పడిన బీఎస్సీ సెన్సెన్స్ 1991 నాటికి కేవలం 1000 పాయింట్లకు మాత్రమే చేరింది. అంటే 5 ఏళ్లలో సెన్సెక్స్ 1000 పాయింట్లకు ఎదిగింది. కానీ, 1992 నాటికి అది 4000 పాయింట్లకు చేరింది. దానికి కారణం ఫైనాన్స్ మినిస్టర్ గా మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాలే. ఆ తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు వెనక్కి చూడలేదు.ఫోన్లను తయారీ చేసే కంపెనీలు చాలానే ఉన్నాయి. కానీ, ఆ ఫోన్ సామాన్యుడికి చేతికి చేరిందంటే మన్మోహన్ సింగ్ తీసుకున్న లిబరలైజేషన్ నిర్ణయమే. అంతకు ముందు ఎవరైనా ఫోన్ కనెక్షన్ పెట్టుకోవాలంటే పర్మిషన్ కోసం నెలలు తరబడి ఎదురుచూడాల్సిందే. ఒక్కోసారి అవి సంవత్సరాలు కూడా అయ్యేవి. సెలబ్రిటీ నుంచి సామాన్యుడి వరకు ఇవాళ అనుభవిస్తున్న విలాసాలు దేశానికి చేరడానికి ఆయనే కారణం. ఆర్థిక మంత్రిగా, ప్రధాని మంత్రిగా ఆయన తీసుకున్న ప్రతీ నిర్ణయం వెనక మారుమూల గ్రామంలో ఉండే ప్రజలకు ఆ ఫలితం దక్కే విధంగానే ఉండేది.ఇక్కడ కొన్ని విషయాలను మాత్రం ఖచ్చితంగా చెప్పుకోవాలి. ఆయనపై కొన్ని విమర్శలు ఉన్నాయి. మౌనమునిగా మారిపోయారని, సొంత నిర్ణయాలు తీసుకోలేదని కొందరు విమర్శిస్తూ ఉంటారు. కాకపోతే ఆయన మౌనమే ప్రత్యర్థులకు అంతుపట్టని సమాధానం. ఇంతకు ముందు చెప్పుకున్నట్టు ఆయన సమాధానం ఎప్పుడూ మాటల రూపంలో కాకుండా చేతల రూపంలోనే ఉంటుంది. ప్రభుత్వ సేవలు దేశంలోని ప్రతీ పౌరుడికి దక్కితే సరిపోదా? ఇంకా ఆయన నోరు విప్పి సమాధానం చెప్పాలా? ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్ నిర్ణయాలతో కంపెనీలు దేశానికి క్యూ కట్టాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి.ప్రభుత్వం సాయం చేస్తుందని చూడకుండా ఎవరి కాళ్ల మీద వాళ్లు నిల్చొనే పరిస్థితిని తీసుకొచ్చారు మన్మోహన్ సింగ్. 2005లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి గ్రామాల్లో ఉండే వారికి ఉపాధి కల్పించారు. ప్రపంచంలోనే ఓ అద్భుతమైన పథకం ఇది. ఇలా ఆయన తన పనులు ద్వారా సమాధానం చెప్పుకుంటూ పోయినపుడు ఇంకా నోరు విప్పి సమాధానం చెప్పాల్సిన అవసరం ఏముంది? ఎందుకు సమాధానం చెప్పాలి? ఏమని సమాధానం చెప్పాలి? మౌనముని అయితే ఏంటీ? మాటల మాంత్రికుడు అయితే ఏంటీ? చివరికిగా దేశ ప్రజలకు మంచి చేయడమే కదా కావాల్సింది.మన్మోహన్ సింగ్ దేశ ప్రజలకు మంచి చేశారనే మాట దగ్గర కొంతమంది కొన్ని అనుమానాలు వ్యక్తం చేస్తారు. దాన్ని కూడా ఇప్పుడే క్లియర్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రైవేటేజేషన్ అంటూ మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాల వలన దేశ సంపద ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లోకి వెళ్లిపోతుందని వారి ప్రధాన విమర్శ. 140 కోట్ల మంది ప్రజలకు ఉపాధి కల్పించి దేశాన్ని ముందుకు నడిపించడం ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమయ్యే పని కాదు. దేశంలోకి ప్రైవేట్ కంపెనీలను స్వాగతించపోతే ఎంతమంది ఉద్యోగాలు దొరుకుతాయి? 1980లో వచ్చిన ఆకలి రాజ్యం సినిమా దేశంలోని నిరుద్యోగాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. డిగ్రీ, పీజీ సర్టిఫికేట్లు దేనికి పనికి రాకుండా పోయేవి. చదువులు పూర్తి చేసుకున్న యువత.. సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్ అని పాటలు పాడుకునే వారు.1980లో దేశ జనాభా 70 కోట్లు మాత్రమే. ఇవాళ 140 కోట్లు మంది అయ్యారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలు తీసుకొని రాకుంటే ఇవాళ్టి 140 కోట్లమంది పరిస్థితి ఎలా ఉండేది? వేల కొద్ది ప్రైవేట్ కంపెనీలు రావడం వలన కోట్ల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. ఆ కంపెనీలు చుట్టూ టీ స్టార్, జ్యూస్ సెంటర్ అని ఇలా చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని మరికొంతమంది ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలబడుతున్నారు. నిజమే ప్రైవేటైజేషన్ వలన ప్రైవేట్ వ్యక్తులు లాభ పడతారనే విమర్శలో కొంత నిజం ఉండొచ్చు. అయితే.. ఐదారు కోట్ల మంది జనాభా ఉండే దేశంలో ప్రభుత్వం అన్ని రకాలుగా పౌరసేవలను అందించగలదు. కానీ, భారత్ లాంటి 140 కోట్లు మంది ఉండే దేశంలో మాత్రం ప్రైవేట్ కంపెనీలు రావడంతోనే అందరికీ పని దొరకుతుంది.ఇక్కడ మరో విషయాన్ని కూడా గుర్తు చేసుకోవాలి. 2008లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం వచ్చింది. కానీ, ఆ మాంద్యానికి భారత్ మాత్రం చలించలేదు. ఎందుకుంటే 1991 తర్వాత మన్మోహన్ సింగ్ తీసుకున్న ఆర్థిక సంస్కరణలే దానికి కారణం. ఒకవేళ ఆయన ఆ నిర్ణయాలు తీసుకొని ఉండకపోతే 2008 నాటికి ప్రజలకు ఉపాధి అవకాశాలు లేక, ద్రవ్యోల్బణం పెరిగి ఎన్నో ఆకలి చావులు చూసి ఉండే వాళ్లం. ఈ ప్రపంచాన్ని ఎవరు కాపాడుతారు అనే సమయంలో కూడా దేశ జీడీపీ 10.8శాతం నమోదు చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కుతుంది. ప్రధానిగా మన్మోహన్ సింగ్ హయంలోనే దేశ ఆర్థిక రంగం కొత్త పుంతలు తొక్కింది. ఆయన గతంలో ఆర్థిక మంత్రిగా అనుసరించిన, తర్వాత ప్రధానిగా ఉన్నప్పుడు చేపట్టిన చర్యలతో? 2007 నాటికి భారత్ అత్యధిక జీడీపీ వృద్ధి రేటు 9 శాతాన్ని సాధించింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో.. ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) చట్టం 2005 ను అమల్లోకి తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రత్యేక ఆర్థిక మండలాల రూల్స్ 2006 నుంచి అమలు ప్రారంభం కాగా.. దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకంగా పనిచేసింది. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తరఫున వసతుల కల్పన, ఇతర ప్రయోజనాలు అందించేలా రూపొందించిన ఈ చట్టం కారణంగా.. అనేక మంది దేశంలోని సెజ్ లలో పరిశ్రమల్ని నెలకొల్పారు. దీంతో..లక్షలాది ఉద్యోగాలతో పాటుగా వేలాది కోట్ల పన్నులు ప్రభుత్వాలకు సమకూరాయి. పరిశ్రమ వర్గాలు ఆ మేరకు ప్రయోజనాల్ని పొందారు.దేశంలోని పేద, వెనుకబడిన వర్గాల వారికి ఆర్థిక చేయూత అందించే ఉద్దేశ్యంతో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రూపొందించిన అద్భుత కార్యక్రమం జాతీయ గ్రామీణ ఉపాధీ హామి పథకం. దీని ద్వారా ఇప్పటికీ..కోట్ల మంది పేదలు ఉపాధికి ఇబ్బంది లేకుండా జీవనాన్ని సాగిస్తున్నారు. 2005లో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ ద్వారా ఏడాదిలో కనీసం 100 రోజుల ఖచ్చితమైన వేతన ఉపాధిని అందించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆదాయ భద్రతను అందించగలుగుతుంది.స్టాటిస్టిక్స్ కమిషన్ ఏర్పాటు చేసిన రియల్ సెక్టార్ స్టాటిస్టిక్స్ కమిటీ నివేదిక ప్రకారం.. 2006-2007లో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో భారత్ 10.08% వృద్ధి రేటును సాధించింది. 1991లో ఆర్థిక వ్యవస్థ సరళీకరణ తర్వాత భారత్ నమోదు చేసిన అత్యధిక జీడీపీ గా ఆర్థిక నిపుణులు చెబుతారు. అంతకు క్రితం 1988-1989లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 10.2%గా నమోదైంది. ఆ రికార్డును అధిగమించి.. 10.08% సాధించింది.

# ప్రొటీన్ ఎక్కువ తీసుకుంటున్నారా..? అయితే ఈ సమస్యలు వస్తాయి.. జాగ్రత్త..!




మానవుని శరీరానికి ప్రోటీన్లు చాలా అవసరం. వీక్ గా ఉన్నప్పుడు కానీ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు గానీ డాక్టర్లు ప్రోటీన్లు ఉండే పదార్థాలు వాడాలని సూచిస్తారు. శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాల్లో ప్రోటీన్ ఒకటి. ప్రోటీన్ అమైనో ఆమ్లాలుగా విచ్ఛిన్నం కావడం వల్ల శరీరంలో కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. దీనితో పాటుగా ఇది హార్మోన్లను నియంత్రిస్తుంది. అలాగే న్యూరోట్రాన్స్మిటర్లు, రోగనిరోధక పనితీరుకు కూడా చాలా అవసరమవుతుంది. అయితే ప్రొటీన్లు ఎక్కువగా వాడటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో తెలుసుకుందాం. ముఖ్యంగా ప్రొటీన్లు ఎక్కువగా కలిగిన ఆహారం తింటే బరువు తగ్గొచ్చని డాక్టర్లు చెబుతుంటారు. కానీ అలాంటి ఆహారం తిన్నప్పుడు స్వల్పంగా అయితే బరువు తగ్గుతారు.. కానీ భవిష్యత్ లో మళ్లీ బరువు పెరగడానికి ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే శరీరంలో కొవ్వువలే ఎక్కువ ప్రోటీన్ నిల్వ ఉండటంతో.. అమైనో ఆమ్లాల పరిణామం పెరుగుతుంది. దీంతో మళ్లీ బరువు పెరిగేందుకు ఛాన్స్ ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. జంతువులతో వచ్చే ప్రోటీన్ తీసుకుంటూ, ఆహారంలో పండ్లు, కూరగాయలు వంటి ఫైబర్ ఎక్కువగా ఉండే మొక్కల ఆహారాన్ని తీసుకోకపోతే.. మీకు మలబద్ధకం సమస్య వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉబ్బరం వంటి ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. అంతేకాకుండా ప్రోటీన్లు అధికంగా తీసుకోవడం వల్ల నోటి నుంచి దుర్వాసన వస్తుంది. ముఖ్యంగా కార్బోహైడ్రేట్లను బాగా తగ్గించినప్పుడు వాసన మరింత ఎక్కువవుతుంది. ఫైబర్ లేని పాలు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకుంటుంటే మీకు విరేచనాల సమస్య వచ్చే అవకాశం ఉంది.

అయితే ఒక వ్యక్తి వారి వయస్సు, లింగం, శరీర బరువు, శరీర కూర్పు, శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి శారీరక శ్రమలో పాల్గొనకపోతే.. వారు వారి శరీర బరువులో కిలోగ్రాముకు కనీసం 0.8 గ్రాముల ప్రోటీన్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మీరు రోజులో 1 గంట పాటు వ్యాయామాలు చేస్తే మీ శరీరంలోని 3 కిలోలకు 1.2 నుంచి 1.7 గ్రాముల ప్రోటీన్ ను తీసుకోవాలంటూ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# తిండి విషయంలో ఈ తప్పులు చేయొద్దు!

## మానవాళి ఆరోగ్యంపై తిండి అలవాట్ల ప్రభావం

## ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయంటున్న పరిశోధకులు

## మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచన

మానవుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అనేక అంశాలలో తిండి అలవాట్లు కూడా ముఖ్యమైనవే. ఆహారపు అలవాట్లు వ్యక్తుల ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని పరిశోధకులు అంటున్నారు. తిండి విషయంలో చేసే కొన్ని తప్పులు చిన్నవే అయినా దీర్ఘకాలంలో చేటు చేస్తాయని, ప్రమాదకర జబ్బులకు దారితీస్తాయని చెబుతున్నారు. ఆహారం విషయంలో కొన్ని అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. అవేంటో చూద్దాం...

ఉదయం అల్పాహారం తినకుండా మధ్యాహ్న భోజనం పీకల దాకా లాగించడం

తిన్నవెంటనే పనిచేయడం

మంచినీరు తక్కువగా తీసుకోవడం

పిచ్చిపట్టినట్టుగా తినడం

నిర్దిష్ట సమయం అంటూ లేకుండా ఎప్పుడంటే అప్పుడు లంచ్ చేయడం.

మధ్యాహ్న భోజన సమయంలో కనీసం స్నాక్స్ అయినా తీసుకోకపోవడం

లంచ్ లో ఎప్పుడూ జంక్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం

మధ్యాహ్నం భోజనం చేయాల్సిన సమయంలో టీ, కాఫీలు తాగడం

హడావిడిగా తినడం

పోషక విలువలున్న ఆహారానికి లంచ్ లో చోటివ్వకపోవడం

లంచ్ కు ఓ ప్రణాళిక అంటూ లేకపోవడం

మధ్యాహ్న భోజనంలో సమతుల ఆహారం తీసుకోకపోవడం

ఈ అలవాట్లన్నీ అప్పటికప్పుడేమీ ప్రభావం చూపవు, కానీ నిదానంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి మొదట్లో వీటి లక్షణాలు ఓ మోస్తరుగానే అనిపించినా, కాలక్రమంలో కోలుకోలేనంతగా నష్టం వాటిల్లుతుంది.

సరైన రీతిలో మధ్యాహ్న భోజనం చేయకపోతే శరీరం తగినంత మోతాదులో కీలక విటమిన్లను, ఖనిజలవణాలను స్వీకరించలేదు. అస్తవ్యస్త భోజన సమయాలు మొదట జీర్ణవ్యవస్థను నాశనం చేస్తాయి. దాంతో ఉదరంలో జీర్ణరసాల ఉత్పత్తిలో సమతుల్యత ఉండదు. మొదట్లో చిన్న సమస్యలే అనుకున్నవి ఆ తర్వాత తీవ్రస్థాయికి చేరతాయి.

ప్రధానంగా, సక్రమమైన తిండి అలవాట్లు లేకపోతే మధుమేహం బారినపడే ముప్పు ఎక్కువ. సరైన సమయంలో ఆహారం తీసుకోకపోవడం, మధ్యాహ్న భోజనం వరకు పరగడుపునే ఉండడం శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను కుదుపులకు గురిచేస్తాయి. దాంతో బ్లడ్ సుగర్ హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

ఇక, కొన్ని రకాల ఆహార పదార్థాలు క్యాన్సర్ కు దారితీస్తాయి. ఒబేసిటీతో పాటు 13 రకాల క్యాన్సర్లకు అనారోగ్యకర ఆహారమే కారణమని పరిశోధకులు గుర్తించారు. మెనింజియోమా, థైరాయిడ్, అడెనోకార్సినోమా, ఈసోఫేగస్, మల్టీపుల్ మైలోమా, కిడ్నీ, యూట్రస్, ఓవరీ, లివర్, గాల్ బ్లాడర్, ఉదరం, ప్యాంక్రియాస్, బ్రెస్ట్ క్యాన్సర్ లకు అనారోగ్యకరమైన తిండికి సంబంధం ఉందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

మధ్యాహ్న భోజనంలో బలమైన పోషకాహారం తీసుకోకపోతే గుండె బలహీనపడుతుంది. అదే సమయంలో గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఉప్పు మోతాదు మించరాదు. ప్రతిరోజు పెద్దవాళ్లు 2,300 ఎంజీ కంటే ఎక్కువ ఉప్పు తీసుకోరాదు. అయితే ప్రస్తుతకాలంలో ప్యాకేజ్డ్ ఫుడ్స్ రూపంలో మనకు తెలియకుండానే ఉప్పు అధికంగా తీసుకుంటున్నాం. ఆరోగ్యకరమైన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సోడియం వినియోగాన్ని నియంత్రించవచ్చు.



# నా ఫిజిక్ ఫిట్‌కి రహస్యం ఇదే..!



తెలుగు ప్రేక్షకులకు ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి మెల్లమెల్లగా టాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని దూసుకు పోతుంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఇటీవల బ్యాక్ టు బ్యాక్ లక్కీ భాస్కర్, మట్కా, మెకానిక్ రాకీ సినిమాల్లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ ఏడాదిలో ఈమె నటించిన ఆరు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో లక్కీ భాస్కర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోగా ఇతర సినిమాల్లో కొన్ని పర్వాలేదు అనిపిస్తే కొన్ని సినిమాలు ఫ్లాప్ అయ్యాయి.

ఈ ఏడాదిలో వరుసగా ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు వచ్చే ఏడాదిలోనూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసేందుకు కమిట్ అయ్యింది. సన్నగా నాజూకుగా ఉండే ఈ అమ్మడు చాలా అందంగా కనిపిస్తూ ఉంటుంది. మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడి ఫిట్‌నెస్ గురించి, ఫిజిక్ గురించి అంతా మాట్లాడుకుంటూ ఉంటారు. సోషల్ మీడియాలో ఈమెకి ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకు కారణం ఆమె అందం అనడంలో సందేహం లేదు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన యొక్క అందం, ముఖ్యంగా ఫిజికల్ ఫిట్‌నెస్‌కి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ఎక్కువ శాతం మంది నా ఫిట్‌నెస్ గురించి మాట్లాడుతూ ఉంటారు. నా ఫిట్‌నెస్‌కి నూరు శాతం నా తండ్రి కారణం. ఆయన చిన్నప్పటి నుంచి నన్ను ఆటల్లో ప్రోత్సహించారు. నా వెంట ఉండి స్పోర్ట్స్ లో ట్రైనింగ్ ఇప్పించారు. అందుకే నేను స్విమ్మింగ్, బ్యాడ్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌గా చాలా మ్యాచ్‌ల్లో ఆడాను అంది. ఒక స్పోర్ట్స్ పర్సన్‌ని కనుక సహజంగానే నేను ఫిట్‌గా ఉండేందుకు వర్కౌట్లు ఎక్కువ చేసే దాన్ని, ఇప్పుడు కూడా అదే అలవాటుతో రెగ్యులర్‌గా తాను ఫిట్‌నెస్ కోసం తాను ఎక్కువగా వర్కౌట్‌లు చేస్తూ ఉంటాను అంది. అందుకే తాను ఇంత ఫిట్‌గా ఉన్నాను అంటూ చెప్పుకొచ్చింది.

ప్రస్తుతం ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. వెంకటేష్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమాలో మీనాక్షి చౌదరి కీలక పాత్రలో కనిపించబోతున్నారు. సంక్రాంతి నుంచి ఈ అమ్మడి సందడి మొదలు పెట్టబోతుంది. వచ్చే ఏడాదిలో ఈ ఏడాది కంటే ఎక్కువ సినిమాలను చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

## ఆషికా రంగనాథ్ లేటెస్ట్ గ్లామరస్ షూట్



## ట్రెండీ లుక్స్‌పై షానయా కపూర్‌కి చాలా ఇష్టం



# అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో స్టన్ అయ్యేలా..

[illegible] మారింది. ఈ సారి బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో సొగసును మెరిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. "బ్లాక్ లవ్%ా%" అనే క్యాప్షన్ తో తన ఫోటోలను షేర్ చేయగా, నెటిజన్లు ఇన్‌స్టాగ్రామ్ ను కామెంట్లతో ముంచెత్తారు. ఈ గ్లామర్ ఫోటోల ద్వారా అనన్య తనలోని స్టైలిష్ మరియు ఎలిగెంట్ లుక్స్ ని అందరికీ పరిచయం చేసింది. అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఈ పిక్స్ ఫ్యాషన్ ప్రియులను స్టన్ అయ్యేలా చేశాయి. సింపుల్ మరియు క్లాసి జ్యూయలరీతో తన లుక్ ను మరింత ఎలివేట్ చేసింది. చోకర్ నెక్లెస్, ట్రెడిషనల్ ఇయర్ రింగ్స్ తో తన లుక్ కు ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ లుక్ లో అనన్యకు వచ్చిన స్పందన చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ ఎంపికలలో ఉన్న విశిష్టత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే వేలకు పైగా లైక్స్ మరియు కామెంట్స్ తో వైరల్ అయ్యాయి. "నువ్వు కూడా గ్లామర్ డోస్ తో షాక్ ఇచ్చేస్తున్నావు" అంటూ ఒక కామెంట్ ఉండగా, మరికొంతమంది ఆమె అందంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అనన్య నాగళ్ల పట్ల అభిమానుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే, ఆమె కెరీర్ లో ఈ గ్లామర్ లుక్ ఒక కొత్త అధ్యాయం లాంటిదని చెప్పవచ్చు. అనన్య తన సినిమా కెరీర్ లో మోస్ట్ లీ పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ పై దృష్టి సారించినప్పటికీ, ఈ విధంగా గ్లామర్ పిక్స్ తో కూడా సర్‌ప్రైజ్ చేయడం చూస్తుంటే, అభిమానుల అంచనాలను పెంచుతోందని చెప్పాలి. ఇటీవల 'పొట్టేల్' సినిమా విడుదలతో పాటు ఈ గ్లామర్ లుక్ తో ఆమె పేరు మరింతగా వెలుగులోకి వచ్చింది. మరి రాబోయే రోజుల్లో అమ్మడు ఎలాంటి పాత్రలను సెలెక్ట్ చేసుకుంటుందో చూడాలి.